# తొలిఏకాదశి - చతుర్మాస వ్రతం

ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలిఏకాదశిగా నిర్ణయిస్తారు. ఈ తొలి ఏకాదశి నుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకూ శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలో ఉంటాడు. ఈనాలుగు మాసాలను చతుర్మాసాలు అంటారు. ఈ చతుర్మాసాలను చతుర్మాస దీక్షగా భావించి దైవారాధన, దైవ కార్యములు మానవ దేహాలలో ఉన్న పరమాత్మని పూజించడం. ఈ నాలుగు మాసాలు బ్రహ్మచర్యం అవలంభించి నిత్య దీపారాధనను చేస్తు దైవస్మరణ ఎవరైతే చేస్తారో వార్కి ముక్తి ప్రాప్తిస్తుంది. ఈ తొలి ఏకాదశి రోజున గోమాతను పూజించి గోమాత కిష్టమైన ఆహారం ఏ చేతులతో అయితే తినిపిస్తారో అట్టి వ్యక్తుల దేహవ్యవస్థలో ఉన్న అనారోగ్యాలు  మటుమాయమయి స్వస్థత చేకూరుతుంది. ఈ చాతుర్మాస దీక్షను సన్యాసులు అత్యంత భక్తి ప్రవత్తులతో నిర్వహిస్తారు.

ఈ తొలి ఏకాదశి రోజున ఏకాదశీ వ్రతం ఆచరించి నాలుగు మాసాలు ఒంటి పూట శాకాహార భోజనం చేస్తే ప్రతిరోజు రాత్రి పూట శాకాహార భోజనం చేస్తు ప్రతి రోజు రాత్రి ప్రారంభ సమయములో చంద్రదర్శనం చేసుకొని శ్రీమన్నారాయణ పదాలను మనసున స్మరణ చేసుకొనిన యెడ చతర్మాసం పూర్తి అయ్యేసరికి దైవ ఆశీస్సులు లభిస్తాయి. ఈ విధమైన ఏకాదశీ వ్రతం, చతుర్మాస దీక్షకు గత యుగాలలో ఎందరో మునీశ్వరుల సతులు ఆచరించారని ప్రతీతి.

చతుర్మాస దీక్ష చివరి రోజున కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరునుని తిరుమలలో సందర్శన అత్యంత శుభం జయం.